# దేహాభిమానం త్యజించినప్పుడే ఆత్మజ్ఞానం కల్గుతుంది

**దినకరుడు శాంతుడై తోచె దినములింక**
**కురచనయ్యె చలిగాలి చురుకు హెచ్చె**
**పొలములన్ రేయి గ్రుడ్డి వెన్నెలలోన**
**కుప్పలన్ నూర్పు కాపులు గొంతులెత్తి**
**పదములన్ పాడదొడగిరి పచ్చపూలు**
**జనపచేలకు ముత్యాల సరులుగూర్చె**
**మిరప పండ్లకు కుంకుమ మెరుపుదాల్చి**
**బంతిపువ్వుల మొగములల్లంత విప్పి**
**మన గృహంబుల ధాన్యసంపదలు నిల్పి**
**సరసురాలైన పుష్యమాసంబునందు**
**పరగనొప్పుచు సంక్రాంతి పండుగొచ్చె.**

**దూషణముల నెల్ల దూరంబుగా నెట్టి**
**ప్రేమభావములను పెంపు చేసి**
**సర్వమేకమన్న సద్బుద్ధి కలిగిన**
**జనులవలన భూమి స్వర్గమగును**

***ప్రేమస్వరూపులారా!*** గడచిన నాలుగు దినములనుండి ప్రశాంతి నిలయం ఒక ప్రత్యేక ప్రపంచంగా గోచరిస్తూ వచ్చింది. ప్రశాంతి నిలయం క్యాంపస్, అనంతపురం క్యాంపస్, బృందావనం క్యాంపస్, ప్రైమరీ స్కూల్ మరియు హైయర్ సెకెండరీ స్కూళ్ళకి చెందిన

sri sathyasai vachanamrutam

విద్యార్థినీ విద్యార్థులు ఈ క్రీడోత్సవాన్ని విజయవంతం గావించడానికి అత్యంత శ్రద్ధాభక్తులతో శ్రమించి పనిచేస్తూవచ్చారు. అధ్యాపకులుకూడా, యువకులు మొదలుకొని వృద్ధులవరకు, ఎంతో శ్రమించి విద్యార్థులకు కావలసిన సహాయం చేశారు. ఈవిధమైన ప్రేమ, ఐకమత్యం, భక్తిప్రపత్తులతోకూడిన సంస్థలు జగత్తులో మరొకచోట కానరావు. ఇట్టి సంస్థలు జగత్తంతా వ్యాపించినట్లైతే అన్ని సమస్యలూ పరిహారం కాగలవు. ఈ క్రీడోత్సవంలో విద్యార్థినీ విద్యార్థులు ఎంతో అద్భుతమైన ప్రదర్శనలను నిర్వహించారు. □□□□□□□□□ □□ □□□□. ఆటపాటలయందేగాక బ్యాండులోను, నాదస్వర సంగీతంలోనూ గొప్ప ప్రతిభను ప్రదర్శించారు. 'లయన్ డ్యాన్సు'లో చిన్నక్లాసు విద్యార్థులేగాక □.□□., □.□.□., □.□□□□. పిల్లలుకూడా పాల్గొని ప్రజలకు ఆనందాన్ని అందించారు. అనంతపురం విద్యార్థినులు స్వామి పుట్టిన పండుగ, కాన్వొకేషన్‌ల సందర్భంగా నాదస్వరం వాయించాలని ఎంతో ఉత్సాహంగా గొప్ప విద్వాంసులవద్దకు వెళ్ళి శిక్షణ పొందారు. తమ తృప్తికోసం కాదు; స్వామికి సంతృప్తిని, ఆనందాన్ని కల్గించాలనే ప్రగాఢమైన ప్రేమోత్సాహాలతో ఈ ఆటపాటలలో పాల్గొన్నారు. ఎన్ని కష్టములనైనా తట్టుకొని, నెట్టుకొని ముందుకు సాగారు.

**"ఎంతమాత్రమని ఎవ్వరు తలచిన అంతమాత్రమే నేను"**

కొన్ని నిమిషాల ముందు మాట్లాడిన డార్జిలింగ్ పిల్లవాడు ఒక రోజున లయన్ డ్యాన్స్‌ను ప్రాక్టీసు చేస్తున్నప్పుడు స్వామికి ఆశ్చర్యం కలిగించే విన్యాసం ప్రదర్శించాలని వద్దన్నా వినకుండా 12 అడుగుల ఎత్తుకి వెళ్ళాడు. కాని, అక్కడినుండి క్రిందికి జారిపడ్డాడు. మెడ బాగా వాచిపోయింది. నేనతనిని కొంతకాలంపాటు విశ్రాంతి తీసుకొమ్మని చెప్పాను. అప్పుడా అబ్బాయి "స్వామీ! నా జీవితం మీ నిమిత్తం ఏర్పడినది. నేను డార్జిలింగ్‌నుండి ఇంతదూరం వచ్చినది స్వామిని సంతృప్తిపరచడానికే. నా దేహం ఏమైనా సరే, నేనీ దీక్షను వదలను," అని ప్రమాణం చేశాడు. అతని దృఢదీక్ష నా మనస్సు కెంతో ఆనందం కల్గించింది. అతని మెడపైన చేయిపెట్టి రుద్ది ఇంక తగ్గిపోతుందని చెప్పాను. "ఎంతమాత్రమని ఎవ్వరు తలచిన అంతమాత్రమే నేను." మీ సంకల్పమును

srisathyasai vachanamrutam

పురస్కరించుకొనియే నా సంకల్పము అభివృద్ధి అవుతుంది. ఆ అబ్బాయి పట్టుదలతో కృషిచేసి, తన ప్రదర్శనతో అందరికీ ఆనందం కల్గించాడు.

**మనస్సును గుర్తించినవాడే మహాజ్ఞాని**

ఈనాడు లోకంలో పిల్లలుగాని, పెద్దలుగాని దృఢమైన దీక్షతో అనేక ఘనకార్యాలను సాధించగల్గుతున్నారు. కాని, ఇంతకాల మైనప్పటికీ ఒక్కరైనా మనస్సు, పదార్థముల మధ్య గల సంబంధాన్ని గుర్తించలేక పోతున్నారు. ఉదయం లేచినది మొదలు రాత్రి పరుండు నంతవరకు మానవుని జీవితం ఈ రెండింటితోనే ముడిపడియున్నది. కాని, ఈనాడు ఎంతటి గొప్ప విద్యావంతుడిన్నైనా □□□□ □□ □□□□? అని అడిగితే, □□ □□□□ □□□ □□□□□□ అంటాడు. దానిని గూర్చి తెలుసుకోవడంవల్ల కలిగే ఫలితమేమీ లేదని వాదిస్తాడు. పోనీ, □□□□ □□ □□□□□□? అని అడిగితే □□□□□ □□□□ అంటాడు; తెలుసుకోవలసిన అవసరం లేదంటాడు. మనస్సును గుర్తించనివాడు మూర్ఖుడనే చెప్పవచ్చు. మనస్సును గుర్తించినవాడే మహాజ్ఞాని. మనస్సుయొక్క స్వరూపమేమిటి? అది ఎక్కడినుండి ఆవిర్భవించింది? దాని పని ఏమిటి? దాని ప్రభావమేమిటి? అని విచారణ చేయాలి. మనస్సు, పదార్థములయొక్క తత్త్వాన్ని గుర్తించాలి. మనస్సు లేకుండా పదార్థము లేదు, పదార్థము లేకుండా మనస్సు లేదు. ఇదొక గులాబీ పుష్పము. ఇది పదార్థము. అయితే, మనస్సే లేకపోతే ఈ గులాబీ పుష్పము కనిపించదు. మనస్సుయొక్క ప్రభావం 'రిఫ్లెక్షన్, రియాక్షన్, రీసౌండ్'లతో కూడినది. సంకల్పముల చేరికయే మనస్సుయొక్క స్వరూపమని అనుకుంటారు. ఐతే, ఆ సంకల్పములు ఎక్కడినుండి ఆవిర్భవిస్తున్నాయి? ఆత్మనుండే ఆవిర్భవిస్తున్నాయి.

**మనస్సు - బుద్ధి - సంస్కారము**

ఆత్మకు మూడువిధములైన శక్తులున్నవి. మొదటిది మనస్సు, రెండవది బుద్ధి, మూడవది సంస్కారము. మనోబుద్ధిసంస్కారముల స్వరూపమే ఆత్మ. మనస్సు ఆత్మనుండియే ఆవిర్భవించినది. మనస్సుయొక్క విశాలత్వమును వర్ణించుటకు సాధ్యంకాదు. సంకల్పించుకుంటే అది క్షణంలో ఎంత దూరమైనా ప్రయాణం చేస్తుంది.

sri sathyasai vachanamrutam

మనస్సుయొక్క శక్తిని ఎవ్వరూ గుర్తించలేరు. దానిని వర్ణించుటకు భాష చాలదు. మనస్సు లేకుండా ఏ చిన్న కార్యాన్నైనా సాధించలేము. ఐతే, మనస్సుకొక రూపం లేదు. ఆత్మశక్తిద్వారానే అది పనిచేస్తుంది. మనస్సుయొక్కతత్త్వాన్ని గుర్తించ వలెనన్న కొన్ని యుగాలైనా చాలవు. రెండవది బుద్ధి. ఇది ప్రకాశవంతమైనది, వికాసవంతమైనది, విచారణశక్తితో కూడినది; స్వార్థస్వప్రయోజనాలకు ఏమాత్రం అవకాశం లేకుండా విచారణ చేస్తుంది. ఇంక, మూడవది సంస్కారం. ఇది ప్రస్తుత జన్మలోనేగాక రాబోయే జన్మలలోకూడా ప్రభావం చూపుతుంది. చెడును దూరంచేసి మంచిని పోషించడమే సంస్కారము. నిత్యజీవితంలో మనం ఆచరించే కర్మలను దోష రహితంగా తీర్చిదిద్దుకోవడమే సంస్కారం. మనోబుద్ధిసంస్కారములను గురించి గ్రంథములద్వారా తెలుసుకోవడానికి సాధ్యంకాదు. కనుకనే, వీటినిగూర్చి పిల్లలకు బోధించాలని నేను సంకల్పించుకున్నాను.

**ఆత్మజ్ఞానంలేనివాడు ఎన్ని విద్యలు నేర్చినా మూర్ఖుడే**

కొందరు మూర్ఖులు కేవలం గ్రంథపరిచయాన్ని ఆధారం చేసుకొని తాము గొప్ప విద్యావంతులమని గర్విస్తుంటారు. అలాంటివారు అసలు విద్యావంతులే కాదు. ఆత్మజ్ఞానం లేనివాడు ఎన్ని విద్యలు నేర్చినా మూర్ఖుడే. గొప్ప విద్యావంతుడని పేరొందిన వ్యక్తి దగ్గరకు వెళ్ళి "అయ్యా! నీవెవరు?" అని ప్రశ్నించండి. అంతటి గొప్ప విద్యావంతుడుకూడా దీనికి సరియైన సమాధానం చెప్పలేడు. "అయ్యా! నేను రామశాస్త్రిని", అని అంటాడు. "రామశాస్త్రి అనేది నీ దేహానికి పెట్టిన పేరేగాని, నీవు కాదు. నీవెవరు?" అని రెండవ తూరి ప్రశ్నించండి. "నేనొక పండితుడను", అని జవాబిస్తాడు. "పాండిత్యము నీవభ్యసించిన విద్యకు సంబంధించినదేగాని, నీవు కాదు. నీవెవరు?" అని మళ్ళీ అడగండి. "నేను భారతీయుడను", అని తన జాతీయతను తెలియజేస్తాడు. తాను గొప్ప విద్యావంతుడైనప్పటికీ "నీవెవరు?" అనే ప్రశ్నకి సమాధానంగా తన దేహం పేరు, వృత్తి పేరు, దేశం పేరు తెలియజేస్తున్నాడు. ఇవేవీ తన నిజతత్త్వానికి సంబంధించినవి కావని తెలుసుకోలేకపోతున్నాడు. కారణం? ఆత్మతత్త్వాన్ని విస్మరించి కేవలం దేహాన్ని మాత్రమే

srisatyasaivachanamrutam

తన దృష్టియందుంచుకుంటున్నాడు. ఆత్మజ్ఞానము లేనివాడు ఆనందాన్ని ఏరీతిగా అనుభవించగలడు? దేహము, మనస్సు నీ స్వాధీనంలో ఉన్న పనిముట్లు మాత్రమే. ఈ పనిముట్లకు అతీతమైన ఆత్మతత్త్వమే నీవు. □□□ □□□ □□□ □□□□□□. అందుకోసమే □□□□□□ □□□ □□□□, □□ □ □□□□□□□□□□ అన్నారు. ఈరీతిగా బోధించినప్పుడు ఆయన సత్యాన్ని గుర్తించి "అయ్యా! నేనింతకాలం దేహాభిమానంలో మునిగి అజ్ఞానంచేత కాలాన్ని వ్యర్థం చేశాను. దేహాతీతమైన, కాలాతీతమైన ఆత్మయే నేను", అని సరియైన సమాధానం చెబుతాడు.

**ఆత్మయే అన్నింటికీ ఆధారం**

ఆత్మ తెరవెనుక ఉండి దేహాన్ని ఆడిస్తున్నది. కాని, మానవుడు ఆత్మను మరచిపోయి దేహాన్ని చూసి అదే సత్యమని భ్రమిస్తున్నాడు. దేహము అశాశ్వతమైనది. నీవు సత్యమైనటువంటివాడవు. సత్యమే నీ పేరు. అదియే ఆత్మ. కనుక, ఆత్మను ఆధారం చేసుకో. దేహాభిమానాన్ని తగ్గించుకో. దేహాభిమానాన్ని వీడనంతవరకు ఆత్మజ్ఞానాన్ని అణుమాత్రమైనా అర్థం చేసుకోవడానికి వీలుకాదు. ఆత్మయే అన్నింటికీ ఆధారమైన శక్తిస్వరూపం. అట్టి ఆత్మశక్తిని అర్థం చేసుకోవాలి. మొట్టమొదట మనస్సుయొక్క తత్త్వాన్ని గుర్తించాలి. పుట్టుట, భూమినుండుట, సంసారము, చావు, బాల్యము, వార్ధక్యము, కర్మలు, కష్టములు, సంతసము ... ఇవన్నీ మనస్సుయొక్క ప్రభావములే. మనస్సుయొక్క తత్త్వాన్ని గుర్తించాలంటే ఇంద్రియాలను అరికట్టుకోవాలి. తన ఇంద్రియాలనరికట్టుకోలేనివాడు ఇతరులకేరీతిగా నాయకత్వం వహించగలడు? ఇంద్రియాలనరికట్టుకున్నవాడే నిజమైన నాయకుడు. మానవుడు ఇంద్రియాల నరికట్టుకోలేక, మనస్సుయొక్క తత్త్వాన్ని గుర్తించలేక, అణుమాత్రమైన విద్యకే అనంతమైన గర్వాన్ని పొందుతున్నాడు. తనకు అన్నీ తెలుసుననుకుంటున్నాడు. అదియే పెద్ద మూర్ఖత్వం. అల్పమైన విషయాలపై దృష్టిపెట్టి ఆత్మతత్త్వాన్ని విస్మరిస్తున్నాడు. అందువల్లనే కష్టనష్టములచేత క్రుంగిపోతున్నాడు. తన తత్త్వాన్ని తాను గుర్తించుకోలేక పోవడంచేతనే సుఖదుఃఖాలకు గురి అవుతున్నాడు. తన తత్త్వాన్ని తాను గుర్తించుకున్నప్పుడు సుఖదుఃఖాలు తనను తాకడానికి సాధ్యంకాదు.

sri sathyasai vachanamrutam

**ఎవరి సుఖదుఃఖాలకు వారే కారకులు**

ప్రేమస్వరూపులారా! మొట్టమొదట మీరు ప్రేమతత్త్వాన్ని గుర్తించండి. మీలో ప్రేమను పెంచుకోండి. ఆ ప్రేమను పదిమందికి పంచండి. ప్రపంచాన్నంతటినీ ప్రేమమయంగా మార్చండి. అప్పుడు మీకు దుఃఖ మనేదే ఉండదు. సుఖదుఃఖాలు మనస్సుద్వారా ఏర్పడుతున్నాయి. కాబట్టి, మనస్సుయొక్క తత్త్వాన్ని గుర్తించండి. అప్పుడే మీరు ధన్యులైపోతారు. మీ సుఖదుఃఖములకు కారకులు మీరేగాని, మరొకరు కారు. మీ కష్టాలకు ఇతరులపై నిందమోపడం మహాపాపం. మీ నడత సక్రమంగా లేకపోవడంచేతనే మీరు కష్టాలకు గురి అవుతున్నారు. కర్మ ఎట్టిదో గమ్యమట్టిది. సంకల్పము లెట్టివో కర్మ అట్టిది. కాబట్టి, సత్సంకల్పములను పోషించుకోండి. మనస్సుయొక్క తత్త్వాన్ని గుర్తించినవాడే నిజమైన మానవుడు. ఇదే వేదాంతసారము. వేదాంతమనగా ఏమిటి? వేదముల అంత్యమే వేదాంతము. అదే ఆత్మజ్ఞానం. ఆత్మను మరచిపోయి దేహభ్రాంతిని పెంచుకోవడం మూర్ఖత్వం కాదా? ఆత్మ అనేది కంట్రోల్ రూమ్ వంటిది. ఆ కంట్రోల్ రూమ్‌లో ప్రవేశిస్తే అన్ని ఇంద్రియాలను క్షణంలో కంట్రోల్ చేయవచ్చును. ఇంట్లో వున్న ఒక్క మెయిన్ స్విచ్‌ని నొక్కితే వేర్వేరు గదులలోని బల్బులన్నీ వెలుగుతాయి. ఆత్మ అనేది మెయిన్ స్విచ్‌వంటిది; ఇంద్రియాలన్నీ వేర్వేరు గదులలోని బల్బులవంటివి. మీరొక భవనమును నిర్మించుకున్నారు. అందులో బెడ్‌రూమ్, స్టోర్‌రూమ్, డైనింగ్‌రూమ్, కిచెన్ ... ఈరీతిగా వేర్వేరు గదులను ఏర్పాటు చేసుకున్నారు. ఒక గదికి మరొక గదికి మధ్యలో ఒక గోడ అడ్డంగా ఉన్నది. గోడలవల్లనే ఇన్ని గదులు ఏర్పడినాయి. ఆ గోడలను కొట్టివేస్తే ఒకే ఒక విశాలమైన హాలు తయారౌతుంది. అదేరీతిగా, మీరు దేహాభిమానమనే అడ్డుగోడను నిర్మించుకోవడం చేతనే ఏకత్వాన్ని గుర్తించలేకపోతున్నారు. అనంతమైన, అమృతమైన ఆత్మతత్త్వాన్ని మీరు అనేక జన్మలనుండి విస్మరిస్తూ అల్పమైన దేహాభిమానాన్ని పెంచుకుంటూ వస్తున్నారు; కనీసం ఈ జన్మ నుండైనా దేహాభిమానాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నం చేయండి. ఏమిటీ దేహము? "ఇదంతా నాది" అంటారు. ఎంతవరకు మీది? దేహం ఉన్నంతవరకే! ఆ తరువాత అది ఎవరిదో! కాబట్టి, 'నాది' అనే మమకారాన్ని తగ్గించుకోండి. ఈ ప్రాపంచికమైన జీవితంలో మానవుడు తరచుగా "నేను", "నాది" అనే

sri sathyasai vahini

పదాలను ఉపయోగ పెడుతుంటాడు. "నేను" అనేది ఆత్మ; "నాది" అనేది పదార్థము. ఆత్మనుండి ఏర్పడినదే మనస్సు, మనస్సుయొక్క ప్రభావమే పదార్థము. మనస్సు, పదార్థములయొక్క తత్త్వాన్ని గుర్తించినప్పుడే ఏకత్వం బోధపడుతుంది.

**దేహం ఒక బల్బువంటిది, ఆత్మయే కరెంటు**

విద్యార్థులారా! మీరు దీర్ఘకాలం జీవించవలసినవారు. ఇప్పటి నుండియే ఆధ్యాత్మికమార్గంలో ప్రవేశించండి. ఏదో వృద్ధాప్యం వచ్చిన తరువాత చూసుకుందామని తాత్సారం చేయవద్దు. □□□□□ □□□□□, □□□□□ □□□□□□, □□□□□ □□□□□□. ఈ వయస్సునుండియే మీరు జాగ్రత్తగా ఉండాలి. ఈ వయస్సులో మీరు కాలాన్ని దుర్వినియోగం చేసుకుంటే ఈ అవకాశం మీకు మళ్ళీ చిక్కదు, దక్కదు. ఈ వయస్సునందే తెలుసుకో వలసినవి తెలుసుకోవాలి. లేకపోతే ఇంకెప్పుడు తెలుసుకుంటారు?

> అందము ప్రాయము ఇంద్రియశక్తియు
> ఉందని నిక్కకురోరన్నా!
> ముందున్నదిరా తొందరలోనే
> ముసలితనమ్మను మొసళ్ళపండుగ
> మసలలేవు, కనుమసకలు మోమున
> ముడతలు పడె, తల నెరిసెనుగా
> ముసలికోతియని పసివారలు నిను
> ముసిముసి నవ్వగ కసరే బొమ్మా!
> తై తై తై తై తై బొమ్మా!
> దీని తమాష చూడర తోలుబొమ్మా!

ఏ క్షణంలో ఈ దేహంయొక్క పరిస్థితి ఏవిధంగా మారుతుందో చెప్పటానికి వీలుకాదు. కాబట్టి, దేహాభిమానాన్ని వదలిపెట్టాలి. ఐతే, దేహము పరాధీనము కాకుండా చూసుకోవాలి; మీ స్వాధీనములోనే ఉంచుకోవాలి. మీరెవరు? ఆత్మస్వరూపులు. 'నేను' అనేదే ఆత్మ. కాబట్టి, దేహమును ఆత్మాధీనం చేయాలి. అందరియందున్న 'నేను' ఒక్కటే. "రామయ్య

sri sathyasai vachanamrutam

ఎవరు?" అంటే "నేను" అని ఒకడు లేస్తాడు. "అనిల్ కుమార్ ఎవరు?" అంటే ఈయన "నేను" అంటాడు. "శాస్త్రిగారు ఎవరు?" అంటే ఆయన "నేను" అంటాడు. ఈరీతిగా, అందరియందున్న ఏకాత్మతత్త్వమే 'నేను'. ఈ 'నేను' అనేదే మూలాధారమైనది (□□□□□- □□□□□□ □□□□□□□□□). దీపావళి రోజున ఒకే దీపమునుండి అనేక దీపాలను వెలిగిస్తాము కదా! అదేరీతిగా, మూలాధారమైన 'నేను' నుండియే అనేక 'నేను'లు ఆవిర్భవించాయి. ప్రతి మానవుడు ఒక బల్బు వంటివాడు. అందరియందున్నది ఒకే 'కరెంటు'. అదే ఆత్మ. భగవంతుడే 'జనరేటర్; అనగా, జనులను ప్రకాశింపజేయువాడు.

ఎవరైనా వచ్చి "ఎవరయ్యా నీవు?" అని ప్రశ్నిస్తే "నేను ఆత్మను" అని పరిపూర్ణ విశ్వాసంతో చెప్పగల్గాలి. మనస్సంటే ఏమిటి? అని అడిగితే, అది ఆత్మయొక్క అంశమే అని చెప్పాలి. మైసూర్ పాక్, గులాబ్‌జామ్, పాలకోవ, మిఠాయి... వీటన్నింటికీ ఏది ప్రధానం? చక్కెర ఒక్కటే. చక్కెరను తీసివేస్తే మైసూర్‌పాక్ లేదు, గులాబ్ జామ్ లేదు, ఇంకే స్వీటూ లేదు. అదేరీతిగా, మనస్సుకి, బుద్ధికి, ఇంద్రియాలకు ఆత్మయే మూలాధారమైనది. మీరు మానవజాతికి చెందినవారు. కాబట్టి, మీ మనస్సును కోతివలె చలింపజేసుకోవద్దు. ఒకవిధంగా చూస్తే ఈనాటి మానవునికంటే కోతియే మేలనిపిస్తుంది. హనుమంతుడు రామాజ్ఞను శిరసావహించి, సముద్రాన్ని దాటి లంక చేరి సీత జాడను తెలుసుకొని వచ్చాడు. ఒకతూరి హనుమంతుడు మానవుని కీరీతిగా బుద్ధి చెప్పినాడట: "ఓ పిచ్చిమానవుడా! కోతినైనప్పటికీ నేను రామకార్యములో పాల్గొన్నాను; రామాజ్ఞను శిరసావహించాను. కాని, నీవు రామకార్యంలో పాల్గొంటున్నావా? నేను రాముని ఎదుట దీనునిగా నిలిచాను, రావణుని ఎదుట ధీరునిగా నిలిచాను. అట్లే, నీవుకూడా మంచివారి ఎదుట వినయంగా తల వంచాలి, చెడ్డవారిని ధీరత్వంతో ఎదుర్కోవాలి."

**వెంట వచ్చేది సంస్కారమేగాని, సంసారం కాదు**

ఈనాటి మానవునికి తోక ఒక్కటి లేదుగాని, కోతిలక్షణాలు మాత్రం ఇంకా పోలేదు. మొట్టమొదట కోతిలక్షణాలను పూర్తిగా త్యజించాలి. ఆత్మను లక్ష్యమునందుంచుకొని, పవిత్రమైన మార్గంలో ప్రవేశించాలి. తాను ఆత్మయొక్క అంశముననే సత్యాన్ని గుర్తించాలి.

sri sathyasai vachanamrutam

సంస్కారము చాలా విచిత్రమైనది. అది కొన్ని జన్మలవరకు మిమ్మల్ని నీడమాదిరి వెంటాడుతూనే ఉంటుంది. సంస్కరించునదే సంస్కారము. సంస్కరించుకునే శక్తి మీలో ఉంది. కాని, దానిని మీరు అలక్ష్యం చేయడంవల్ల మిమ్మల్ని మీరు సంస్కరించుకోలేకపోతున్నారు. కట్టకడపటికి మీరు పోయే సమయంలో మీవెంట వచ్చేది సంస్కారమేగాని, సంసారం కాదు. అట్టి సంస్కారాన్ని అలక్ష్యం చేసి, తుమ్మితే తూలిపోయే సంసారాన్ని కట్టుకొని, అదే నిత్యమని, సత్యమని భావించి అశాంతికి గురి అవుతున్నారు.

నిద్దురనుండి లేచి మరి నిద్దుర పోయెడుదాక పొట్టకై
హద్దును పద్దు లేక వ్యయమందగ జేయుచు జీవితంబు నీ
విద్దెల ధారపోసి అరవిందదళాక్షుని విస్మరించి ఏ
పెద్ద సుఖంబు నొందితివొ ప్రీతిగ యోచన చేయు మానవా!

ప్రపంచపటాన్ని చూసినంతమాత్రాన ప్రపంచాన్నంతటినీ చూసినట్లు అవుతుందా? ఆచరణలోలేని చదువు కూడా అలాంటిదే. భగవంతుణ్ణి విస్మరించి, లోకాన్ని విశ్వసించి మానవుడు ఏమి సుఖాన్ని అనుభవిస్తున్నాడు? ఏమి సంపాదిస్తున్నాడు? దేశదేశాలు తిరిగి కోట్లకొద్దీ డబ్బు సంపాదిస్తున్నాడు. కాని, పోయే సమయంలో ఒక్క కాసైనా వెంట తీసుకువెళ్ళగల్గుతున్నాడా? తాను ప్రపంచాన్నంతా చుట్టి వచ్చానని గర్విస్తున్నాడు. కాని, ప్రపంచాన్ని చుట్టడంవలన వచ్చిన ఫలితమేమిటి? ఒక స్పూను పచ్చడిలో ప్రవేశిస్తుంది, సాంబారులో మునుగుతుంది, పాయసంలో మునుగుతుంది. కాని, ఆయా పదార్థాల రుచి దానికేమైనా తెలుస్తుందా? అదేరీతిగా, మనిషి అన్ని దేశాలూ తిరుగుతున్నాడు, అన్ని గ్రంథాలూ చదువుతున్నాడు. కాని, ఏమి ప్రయోజనం? వానిలో జ్ఞానగంధమే లేదు.

**ప్రాపంచిక విద్య - పరవిద్య**

విద్యార్థులారా! మీరు ఆటల్లో పాల్గొన్నారు, గొప్ప చాకచక్యాన్ని చూపించారు, ప్రైజులు పొందారు. ఇదంతా ప్రాపంచిక సంబంధమైనది. అయితే, ఇదికూడా అవసరమే. "ఇహమున సుఖియింప హేమతారక విద్య, పరమున సుఖియింప బ్రహ్మవిద్య." ప్రాపంచిక విద్య 'లెఫ్ట్ లెగ్' (ఎడమకాలు); పరవిద్య 'రైట్ లెగ్' (కుడికాలు). 'లెఫ్ట్', 'రైట్' రెండూ



sri sathyasai vachanamrutam

చేరినప్పుడే మార్చింగ్ సాధ్య మౌతుంది. అదేరీతిగా, ప్రాపంచిక విద్య, పరవిద్య రెండింటినీ నేర్చినప్పుడే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చు. మన నిత్య జీవితంలో 'లెఫ్ట్ హ్యాండ్' (ఎడమచేయి) గలీజును శుభ్రం చేస్తుంది; 'రైట్ హ్యాండ్' (కుడిచేయి) కర్తవ్యకర్మలను నిర్వర్తిస్తుంది. ప్రతి పనికి మనం 'రైట్ హ్యాండ్'ను ఉపయోగిస్తున్నాము. కాబట్టి, 'రైట్ హ్యాండ్'తో రైట్ పనులే చేయాలి. 'లెఫ్ట్' వెనక్కిపోతుంది, 'రైట్' ముందుకి వస్తుంది. 'లెఫ్ట్' (ప్రపంచము)ను ఏదో ఒకనాటికి వదలిపెట్టక తప్పదు (□□□ □□ □□ □□□□); కాని, 'రైట్' (ఆధ్యాత్మికం) ఎప్పుడూ రైటే! "నేను" అనే మూలాధారమైన తత్త్వాన్ని గుర్తించాలి. అదే మీ జీవిత లక్ష్యము. అది మీలోనే ఉన్నది. దానిని గుర్తించుకోండి. ఎట్లా గుర్తించాలి? బుద్ధిద్వారానే గుర్తించాలి. ఎందుకంటే, బుద్ధి ఆత్మయొక్క ప్రతిబింబమే. బుద్ధి విచారణాశక్తితో కూడినది, మంచిచెడ్డలను నిర్ణయిస్తుంది. ఒక మోసంబి పండును భుజించాలంటే పైతొక్కను వొలిచి పారవేసి లోపలి జ్యూస్‌ను మాత్రమే స్వీకరిస్తాము. మీరు చూసే ఉంటారు – కోతి కూడా అరటిపండును తినే ముందు తొక్కను వొలిచి పారవేస్తుంది. అదేరీతిగా, మానవుడు మంచిని స్వీకరించాలి, చెడ్డను విసర్జించాలి. మానవుడై పుట్టి పశువువలె, కోతివలె జీవితాన్ని గడిపితే ప్రయోజన మేమిటి? అయితే, పశువునుండి కూడా మనిషి నేర్చుకోవలసిన పాఠమొకటున్నది. అది చేనులో ప్రవేశించి నోటికి అందినదంతా గబగబా తినేస్తుంది; తన స్వస్థానానికి చేరుకున్న తరువాత నిదానంగా నెమరువేసి మ్రింగుతుంది. అదేరీతిగా, మానవుడు ప్రపంచంలో మంచి అనేది ఎక్కడ కనిపించినా ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్వీకరించాలి. తరువాత దానిని మననం చేసి ఆచరణలో పెట్టాలి. ఎట్టి చదువులూ ఎఱుగని పశుపక్షిమృగాదులు సైతం తమ స్వభావాన్ని అనుసరిస్తున్నాయికాని, ఎంతో గొప్ప చదువులు చదివిన మానవుడు మాత్రం తన 'స్వ'భావాన్ని విస్మరించి, పరమ మూర్ఖుని వలె ప్రవర్తిస్తున్నాడు. మూలాధారమైన ఆత్మతత్త్వాన్ని గుర్తించనప్పుడు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథమెటిక్స్ మున్నగు భౌతిక విద్యలలో నూటికి నూరు మార్కులు సాధించినా ప్రయోజనమేమిటి? పుస్తకంలో ఉన్నది మస్తకంలో నింపుకొని దానిని పరీక్షలో కక్కి మంచిమార్కులు తెచ్చుకోవచ్చును. కాని, ఆధ్యాత్మికంలో ఎన్ని మార్కులు వచ్చాయి? భౌతికవిద్యలో ఫస్ట్ క్లాసు, ఆధ్యాత్మికంలో జీరో మార్కులు!

sri sathyasai vachanamrutam

భౌతికవిద్యలో మంచిమార్కులు తెచ్చుకోవలసిందే. మంచిమార్కులు తెచ్చుకోవడమేగాక చెడ్డ రిమార్కులు లేకుండా చూసుకోవాలి.

**రాముడూ తానే, యముడూ తానే**

ఇంతకుముందు ఆ పిల్లవాడు తన అనుభవాన్ని మీకు వివరించాడు. వాడు క్రిందపడినప్పుడు తనకింక ఛాన్సు పోయిందని బాధపడ్డాడు. అతని పట్టుదలను చూసి నేను క్షణంలో అతని బాధను నయంచేశాను. ఆ పట్టుదల కావాలి, ఆ నమ్మకం కావాలి. పురందరదాసు చెప్పాడు, "భగవంతుడా! ఎంతమాత్రమని ఎవ్వరు తలచిన అంతమాత్రమే నీవు. రాముడవూ నీవే, యముడవూ నీవే. భక్తులను రక్షించే సమయంలో నీవు రాముడవు, దుష్టులను శిక్షించే సమయంలో యముడవు. ప్రహ్లాదునిపాలిట నీవు నారాయణుడవు, హిరణ్యకశిపునిపాలిట నీవు యముడవు." భగవంతుడు మంచికి సహాయం చేస్తున్నాడు, చెడ్డను శిక్షిస్తున్నాడు. భగవంతుణ్ణి ఎవరైనా విమర్శిస్తే, వానికంటే వేరే యమదూత లేదు. భగవంతునికి దూరమైతే, అంతకంటే నరకము మరొకటి లేదు. "దేవుణ్ణి తలవనివారు లోకంలో ఎంతమంది బ్రతకటం లేదు," అని కొందరు వాదించవచ్చు. నిజమే, బ్రతుకుతున్నారు. కాని, ఏవిధంగా? కుక్కల వలె, నక్కలవలె బ్రతుకుతున్నారు. మనుష్యులుగా బ్రతకాలి. భక్తులుగా, పవిత్రులుగా రూపొందాలి. భగవదనుగ్రహానికి పాత్రులు కావడానికి కృషి చేయాలి.

**అక్కడ, ఇక్కడ, ఎక్కడ చూసిన ఉన్నది ఒక్కడే!**

విద్యార్థులారా! ఇంతకాలం మీరిక్కడ చదువుకున్నందుకు మన ఇన్‌స్టిట్యూట్ పేరును నిలబెట్టండి. ఇదే మీరు చూపించవలసిన కృతజ్ఞత. ఇతర సంస్థల్లో డబ్బు పెట్టనిదే సీటు ఇవ్వరు. కాని, ఇక్కడ విద్య పూర్తి ఉచితంగా అందించబడుతోంది. డబ్బు వస్తుంది, పోతుంది. కాని, నైతికవిలువలు వస్తే అభివృద్ధి చెందుతాయి. కాబట్టి, నైతికవిలువలను పెంచుకోండి. మీరిన్నివిధాలుగా స్వామిప్రేమను అనుభవించినందుకు మీ దేహంలో అణువణువులోనూ కృతజ్ఞతను నిల్పుకోవాలి. మానవునికి కృతజ్ఞత చాలా ప్రధానమైనది. ఒక చిన్న ఉదాహరణ: పిల్లలకు లయన్ డ్యాన్స్ నేర్పించడానికి సింగపూరు నుండి ఒక

sri sathyasai vachanamrutam

ట్రైనర్ వచ్చాడు. అతను తిరిగి వెళ్ళేముందు నేను వార్డెన్‌ని పిలిచి, "అతను వచ్చి పిల్లలకు లయన్ డ్యాన్స్ నేర్పించాడు. పిల్లలు సంతోషించారు. మనంకూడా అతన్ని సంతోషపెట్టాలి కదా! ఏమి చేస్తే బాగుంటుంది?" అని అడిగాను. అతనేమీ చెప్పలేదు. అప్పుడు నేను, "పిచ్చివాడా! మనం పొందిన ఉపకారానికి తగిన కృతజ్ఞతను చూపించాలి. అతను రావడానికి, పోవడానికి 40 వేలు ఖర్చు అవుతుంది. కాబట్టి, తక్షణమే అతనికి 50 వేల రూపాయలు ఇచ్చి పంపించు," అని చెప్పాను. ఈరీతిగా, వచ్చినవారిని నేను సంతృప్తిపరచి పంపుతుంటాను. మీరు చేసే పనులవలన కలిగే కష్టమో, నష్టమో అన్నీ భరిస్తుంటాను. ప్రతి పిల్లవాని విషయం, ప్రతి ట్రైనరు విషయం స్వామి స్వయంగా చూసుకుంటున్నాడు. "స్వామి ఎక్కడో ఉన్నాడు, స్వామికి ఎలా తెలుస్తుంది?" అని మీరు అనుకుంటారు. అక్కడ, ఇక్కడ, ఎక్కడ చూసిన ఉన్నది ఒక్కడే. కాని, ఈ సత్యాన్ని మీరు గుర్తించుకోలేకపోతున్నారు.

**'యూనిటీ' ఉన్నచోటే 'డివినిటీ'**

ఈ క్రీడోత్సవాన్ని విజయవంతం గావించడానికి అందరూ చాలా శ్రమించారు. టీచర్లు కూడా చాలా శ్రమపడ్డారు. యువకులే కాదు, వృద్ధులైన రాధాస్వామి, రామమూర్తికూడా పిల్లలకు ఎంతో సహాయం చేశారు. వారు రిటైర్మెంట్ తరువాతకూడా మన కాలేజిలో పని చేస్తున్నారు. అందరూ వారివారి శక్తికొలదీ పాటుపడ్డారు. 'యూనిటీ' ఉన్నచోటే 'డివినిటీ' ఉంటుంది. 'డివినిటీ' ఒక్కటి ఉంటే అన్నీ సమకూరుతాయి. అందరూ శ్రమించి పనిచేశారు, గొప్ప విజయాన్ని సాధించారు. ఈ విజయానికి మూలకారణం ఏ ఒక్కరో కాదు, అందరూ ఇందులో భాగస్వాములే. మన ఇన్‌స్టిట్యూట్‌వంటి ఇన్‌స్టిట్యూట్ మరొకటి కనిపించదు. ఇక్కడ అందరూ ఎంతో అన్యోన్యముగా, అనుకూలముగా, ప్రేమభావముతో జీవిస్తున్నారు. దీనికంతటికీ మూలకారణం స్వామియొక్క ప్రేమతత్త్వమే. పిల్లలకోసం ఎన్ని కోట్లైనా ఖర్చుపెట్టడానికి నేను వెనుకాడను. ఏది కావలసినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. పిల్లలు బాగుపడాలి, దేశానికి ఆదర్శాన్ని అందించాలి. ఇదే నేను కోరేది.

అనంతపురం క్యాంపస్‌కి చెందిన ఆడబిడ్డలుకూడా చాలా శ్రమపడ్డారు. నిజంగా పుట్టపర్తిలో ఉన్నవారిదే గొప్ప అదృష్టం. ఎందుకంటే, ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం

sri sathyasai vahini.org

స్వామియొక్క దర్శన, స్పర్శన, సంభాషణ భాగ్యములను అనుభవించగల్గుతున్నారు. కాని, అనంతపురం క్యాంపస్‌లోని స్త్రీలకు ఇలాంటి అవకాశం లేదు పాపం! నేను అనంతపురం వెళ్ళి 12 సంవత్సరాలైంది. నేను వెళ్ళకపోయినా వాళ్ళు స్వామి తమ చెంతనే ఉన్నారని భావించి భక్తిశ్రద్ధలతో పనిచేస్తున్నారు. వారి భక్తిప్రపత్తులే వారికి విజయాన్ని అందిస్తాయి. నేను త్వరలోనే అనంతపురం వెళ్ళి వాళ్ళకి ఆనందాన్ని అందించి వస్తాను. ప్రతి కర్మకు ఒక ఫలితం ఉంటుంది. కాని, వేచి ఉండాలి.

**యుద్ధం జరగదు...**

ముఖ్యంగా భారతదేశానికి చాలా శుభం చేకూరుతుంది. ఏ నిమిషంలో పాకిస్థాన్‌తో యుద్ధం వస్తుందో అని అనేకమంది భయభ్రాంతులతో కుమిలిపోతున్నారు. యుద్ధం జరగదు. భారతదేశం పవిత్రమైన దేశం, ఎప్పుడూ సుక్షేమంగానే ఉంటుంది. ఏవో చిన్నచిన్నవి కొన్ని జరుగుతూనే ఉంటాయి. నలుగురున్న చిన్న కుటుంబంలో కూడా ఒకరితో ఒకరు 'లడాయి' వేస్తుంటారు. అలాంటప్పుడు కోట్లాది జనాభా ఉన్న దేశంలో చిన్న చిన్న 'లడాయిలు' రాకుండా ఉంటాయా? కాని, యుద్ధం అనేది లేదు. వారు, వీరు ఏకోన్ముఖులై సోదరసోదరీమణులవలె జీవిస్తారు. మీరుకూడా నిత్యం "లోకాస్సమస్తా స్సుఖినో భవంతు" అని హృదయపూర్వకంగా ప్రార్థన చేయండి. లోకమే లేక మీరు లేరు. మీరే లేక లోకమెక్కడ? లోకానికి, మీకు సన్నిహిత సంబంధబాంధవ్యమున్నది. కాబట్టి, లోక క్షేమాన్ని ఆశించి భగవన్నామాన్ని స్మరిస్తూ, సంఘసేవలో పాల్గొనండి.

*(2002 జనవరి 14వ తేదీ ఉదయం సాయికుల్వంత్ సభామండపంలో భగవాన్ బాబావారి దివ్యోపన్యాసం)*

sri sathyasai vachanamrutam